తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

బుధవారం

17 జూలై 2024

పేజీలు : 08

Follow :

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మహబూబ్‌నగర్‌లో బీజేపీ జెండా ఎగరాల్సిందే






## జిల్లా కార్యవర్గ సమావేశంలో ఎంపీ డీకే అరుణ

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహబూబ్ నగర్‌లో అన్ని స్థానాలు బిజెపి అభ్యర్థులు గెలుపొందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు , మహబూబ్ నగర్ ఎంపీడీకే అరుణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రధానిగా మూడోసారి గెలిచిన సందర్భంగా మోడీకి ధన్యవాద తీర్మానంతో పాటు మొత్తం 6 అంశాలతో కూడిన రాజకీయ తీర్మాణాలకు ఆమోదం తెలిపారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తల విధివిధానాలు, భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. పాలమూరులో బీజేపీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని, గ్రామీణ మారుమూల ప్రాంతాల ప్రజలు సైతం మోది నాయకత్వాన్ని కోరుకున్నారు. తెలంగాణలో అభివృద్ధి అంతా మోడీ నిధులతోనే జరుగుతున్నాయని ప్రజల్లోకి తీసుకెళ్ల గాలిగామని, అందుకే ప్రజలు నమ్మి తమను గెలిపించాలని ఆమె పేరు కొన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో బిజెపి గెలవకూడదని కాంగ్రెస్ ఎన్నో కుట్రలు చేసిందని, ముఖ్యమంత్రి స్థాయి నుండి గ్రామస్థాయి కార్యకర్త వరకు అందరూ బిజెపి గెలుపును అడ్డుకోవాలని చూసారని, కానీ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని మహబూబ్ నగర్ ప్రజలు నమ్మి బీజేపీ అభ్యర్థి నైనా నన్ను గెలిపించాలని అన్నారు . ప్రతి కార్యకర్త కష్ట ఫలితమే నా ఈ గెలుపు సాధ్యమైందన్నారు. ఇదే పట్టుదలతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 7లో..



## ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తాం

బస్సు నడిపిన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి 7లో..



## సిఎం నిర్వహించిన సదస్సులో పాల్గొన్న పేట కలెక్టర్ సిక్తా

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో నిర్వహించిన జిల్లా కలెక్టర్‌ల సదస్సులో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ పాల్గొన్నారు.వివిధ అంశాలపై చర్చించారు.



## కలెక్టర్ నాటిన మొక్కలకు రక్షణ కరువు

### సింగూర్ సెక్రటరీ నిర్లక్ష్యం వృక్ష సంపద వృధా

**పుల్కల్ జూలై 16 (జనంసాక్షి)**

మండల పరిదిలోని సింగూర్ గ్రామంలో వృక్ష సంపదను పెంచడంలో శూన్యం కనబడుతోంది. తెలంగాణలో సంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉందని అప్పటి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. కానీ సింగూర్ గ్రామంలో ఆయన చేతుల మీదుగా లక్షలు ఖర్చుపెట్టి ప్రారంభించిన వృక్ష సంపదలో నాటిన మొక్కలు ఒక మొక్క కూడా మిగలకుండా ఏండిపోయాయి. ఆ మొక్కలకు రక్షణ లేకపోవడం నాటిన మొక్కలను మండల అధికారులు గ్రామ పంచాయితీ సెక్రటరీ పట్టించుకోకపోవడంతో ఆ వృక్ష సంపద లక్షలలో నష్టం జరిగింది. సింగూరు ప్రాజెక్టు వద్ద దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పలు రకాల చేట్లను నాటిన అధికారులు 7లో..

## ప్రమాదకరంగా కల్వర్టు

### పట్టించుకోని అధికారులు




**కొండపాక, జూలై,15(జనం సాక్షి):**

రహదారిలో ప్రమాదం పొంచి ఉంది రోడ్డుపై ఉన్న కల్వర్టు ప్రమాదంగా మారింది. పెద్దగుంట ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందికరంగా ఉంది. వాహనదారులు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందలాదిమంది ప్రయాణించే రోడ్డుపై అధికారులు కానీసం ప్రమాద సూచిక బోర్డు కూడా పెట్టకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ వర్షాకాలంలో ప్రమాదం జరిగితే కానీ అధికారులు మొద్దు నిద్ర వీడేలా లేరు.



**వివరాల్లోకి వెళితే..**

మండలంలోని దుద్దెడ గ్రామం నుండి బందారం, అంకిరెడ్డిపల్లికి వెళ్లే రహదారిపై కల్వర్టు ప్రమాదకరంగా మారింది.అధికారులు ఎటువంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదమరిచి ప్రయాణించారో ప్రమాదం భారిన పడ్డట్లే.సిద్దిపేట ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా గతంలో బందారం,అంకిరెడ్డిపల్లి మీదుగా వెళ్లే రోడ్డు బీటీ రోడ్డుగా ఉండేది. సిద్దిపేట ఔటర్ రింగ్ రోడ్డు విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో బీటీ రోడ్డు అటాచ్ కావడం వల్ల దాన్నే ప్రాతిపదికన తీసుకొని ఔటర్ రింగ్ రోడ్డు ని విస్తరించారు.

మిగతా7లో



## విద్యార్థులు కష్టపడి చదవాలి

**తూప్రాన్ జులై 16(జనం సాక్షి):**

ప్రతి విద్యార్థి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడా అవుతానని అకుంఠిత దీక్షతో చదవాలని తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి తెలిపారు. తూప్రాన్ టోల్గేట్ వద్ద గల తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలలో విద్యార్థులకు డ్రగ్స్‌పై కౌన్సిలింగ్ ఇచ్చిన సందర్భంగా మాట్లాడారు చదవక పోవడానికి చదువులు వెనుకబడడానికి కారణాలను తెలుసుకొని చదువుకోవాలని ప్రతి ఒక్క విద్యార్థి ప్రతినిధి అవుతానని దీక్షతో కష్టపడి చదవాలని కోరారు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం చాలా నాశనం అవుతుందని అన్నారు తల్లి తండ్రులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కౌన్సిలింగ్ ప్రోగ్రాం ఏర్పాటుచేసి, యువత డ్రగ్స్‌కు అలవాటు కాకుండా, దానిని మనకు మనముగా నిలువరించడం ఎలాగో తగిన సూచనలు, మెలుకవలను చెప్పారు. ఈ మధ్య యుక్త వయసులోని స్కూల్, కాలేజీలో విద్యార్థి యువత డ్రగ్స్ మహమ్మారి బారిన పడకుండా, వారి కెరీర్ పై దృష్టి పెట్టాల్సిందని సూచించారు. అలాగే పిల్లలకి కెరీర్ గైడెన్స్ పై కూడా అవగాహన కల్గించారు. గత 6 నెలల క్రితం మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ సందర్శన తరువాత విఎస్‌టిఐటిసి వంటి కంపనీ సిఎస్ఆర్ నిధులతో పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులను, ప్రిన్సిపాల్ ప్రసాద్‌ను అడిగి తెలుసుకున్నారు.



## అంగన్వాడితోనే పిల్లలలో మార్పు

**తూప్రాన్ జూలై 16 (జనం సాక్షి):**

అంగన్వాడీలలోనే పిల్లలు మార్పు వస్తుందని అమ్మ మాట అంగన్వాడి బాట అని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ తెలిపారు. 16వ వార్డులో అంగన్వాడిని ఆమె సందర్శించ మాట్లాడారు. విద్యార్థికి అంగన్వాడితోనే మాకు వస్తుందని అంగన్వాడీ టీచర్ తో విద్యార్థులకు అవినాభావ సంబంధం ఏర్పడుతుందని అందరితో భోజనం చేసే అలవాటు ఇతర అలవాట్లు నేర్చుకుంటారని తోటి పిల్లలతో స్నేహం పెరుగుతుందని అక్కడినుండి చదువుకోవాలని జిజ్ఞాస వారిలో మార్పు వస్తుందని అన్నారు. తూప్రాన్ పురపులపాలక సంఘం 16వ వార్డులో పర్యటించారు సీజనల్ వ్యాధులకు వచ్చే అవకాశాలు ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 16 వ వార్డు కౌన్సిలర్ కోడిప్యక నారాయణ గుప్తా. మున్సిపల్ కమిషనర్ ఖాజా మొహిజుద్దిన్. వర్షా కాలం సమిపిస్తునందున 16 వ వార్డు యందు స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను తెలుసుకుంటూ వెనువెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, బానపురం రాజు, జమాల్పూర్ లక్ష్మీబాయినారోజి చింత రవిందర్ రెడ్డి, వార్డు ముఖ్య నాయకులు నర్సింహులు నాగులు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు శ్రీ మధుసూదనా సాయి సేవలు అమోఘం

### సినీ హీరో నటుడు సుమన్

**కొండపాక, జూలై,16(జనం సాక్షి):**

సమాజానికి సద్గురు శ్రీ మధుసూదనా సాయి చేస్తున్న సేవలు అమోఘమని ప్రముఖ సినీ నటుడు సుమన్ అన్నారు.కొండపాక మండల కేంద్రంలో ఉన్న శ్రీ సత్యసాయి ప్రశాంతి నికేతనం మహిళా కళాశాలలో మంగళవారం జరిగిన వనమహోత్సవంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో పేద విద్యార్థుల ఎదుగుదలకు సత్యసాయి కళాశాల కృషి ఎంతగానో చేస్తుందన్నారు. విద్యార్థుల పాటలు, నృత్యాలు ఎంతగానో అలరించాయన్నారు. ఈ క్యాంపస్‌లో విద్యార్థులందరకి క్రమశిక్షణతో పాటు అద్భుతమైన తెలివితేటలు ఉన్నాయన్నారు. తెలంగాణలో ఐదు సంవత్సరాల క్రితం మహిళ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం, నేడు అది యూనివర్సిటీ స్థాయికి ఎదగడం ఎంతైనా గొప్ప విషయం అని అన్నారు. విద్యార్థినులకు ఉచితంగా చదువుతోపాటు, వసతి ఏర్పాటు చేయడం ఆర్థికంగా వారు నిలదొక్కుకునే విధంగా చేస్తున్న ప్రయత్నం ఎంతైనా అభినందనీయం అని అన్నారు. సమాజ హితం కోసం పాటుపడుతున్న ఇలాంటి సంస్థలకు ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సంస్థలకు చేయూతనివ్వాలని కోరారు. సద్గురు శ్రీ మధుసూదనా సాయి వారి నిర్వహణలో, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో 28 క్యాంపస్‌లు ఏర్పాటు చేసి, 6000 మంది విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడమే కాకుండా, ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఉచిత మెడికల్ కళాశాలను నిర్వహించడం ఒక్క సద్గురు శ్రీ మధుసూదనా సాయికి దక్కిందన్నారు. కళాశాలలో విద్యార్థినిలకు మార్షల్ ఆర్ట్స్ కూడా శిక్షణ ఇవ్వాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి సుమన్ ను కళాశాల చైర్ పర్సన్ పూర్ణిమ శంకర్, కార్యదర్శి



శంకర్‌లు సత్కరించారు. ఇక్కడికి రావడం అదృష్టంగా భావిస్తున్నానని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని సూచించారు. చెట్లను నరికి ప్రకృతితో చెలగాటమాడి ప్రజలు అనారోగ్యానికి గురికావద్దని సూచించారు. భావితరాలకు మనమిచ్చే ఆస్తి స్వచ్ఛమైన పర్యావరణమే కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ కోఆర్డినేటర్ సునయన, డిప్యూటీ చైర్ పర్సన్‌లు రేష్మ కుందర్, మానస, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్థం శివ పంచాక్షరి కోటి జపం

### శ్రీ కాశి జ్ఞాన సింహాసనాదీశ్వర శివాచార్య స్వాములు


**సంగారెడ్డి ప్రతినిధి, జులై 16 (జనం సాక్షి)**

లోక కళ్యాణార్థం ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండేందుకు పచ్చని పంటలతో పల్లెలు విరాజిల్లాలని గొప్ప సంకల్పంతో నిర్వహిస్తున్న శివ పంచాక్షరి కోటి జప యజ్ఞం సత్ఫలితాలను ఇస్తుందని శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర 1008 శ్రీ శ్రీ డాక్టర్ చంద్రశేఖర శివచార్య మాస్వాములు అన్నారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని చౌకీమట్టంలో నిర్వహిస్తున్న శివ పంచాక్షరి కోటి జపయజ్ఞ సామూహిక ఇష్ట లింగార్చన మహోత్సవం నాలుగవ రోజు భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అధ్యక్షులు చిల మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న



కార్యక్రమానికి నిత్యం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కాశీ జగద్గురును దర్శించుకొని ఆశీర్వాదం పొందుతున్నారు. భక్తులను ఉద్దేశించి శ్రీ కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర 1008 శ్రీ శ్రీ డాక్టర్ చంద్రశేఖర శివచార్య మాస్వాములు సందేశమిస్తూ లోక కళ్యాణార్థం అందరు కూడా సుఖసంతోషాలతో ఉండేందుకు పచ్చని పంటలతో పల్లెలు విరాజిల్లాలని గొప్ప సంకల్పంతో నిర్వహిస్తున్న శివ పంచాక్షరి కోటి జప యజ్ఞం సత్ఫలితాలను ఇస్తుందని అన్నారు. అంధకారాన్ని తొలగించే శక్తి గురువుకు ఉంటుందని ఆ గురువు సమక్షంలో శివ పంచాక్షరి జప యజ్ఞం చేయడం ఎంతో అదృష్టమని ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం అన్నారు. సాయంకాలం ప్రవచనామృత కార్యక్రమంలో శ్రీ శ్రీ మహంత్ సిద్దేశ్వర నందగిరి మహారాజ్ బర్దిపూర్, ప్రొఫెసర్ కసిరెడ్డి వెంకటరెడ్డి వారి ప్రసంగాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడగామా శ్రీశైలం, కోశాధికారి పులు మామిడి వీరేశం, ఉపాధ్యక్షులు గంతల బసవరాజ్, మహిళా గౌరవ సభ్యులు, సమాజం సభ్యులు, అర్చక పురోహితులు,భక్తులు పాల్గొని జగద్గురువుల పాదదర్శనం చేసుకుని మహా ప్రసాదం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# ఘనంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు



**సంగారెడ్డి జులై 16 (జనం సాక్షి)**

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని అంతారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా వారికి గ్రామ పెద్దలు, విద్యార్థులుఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి దశరథ్ హాజరైనారు. ప్రధానోపాధ్యాయులు రమేష్ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్లిన టి. బాల్ రాజ్, బి.సుజాత పాఠశాలకు కొత్తగా వచ్చిన ఉపాధ్యాయులు బి. సిద్దేశ్వర్, మోహిని లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దశరథ్ మాట్లాడుతూ మునిపల్లి మండలంలోని అంతారం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు బాల్ రాజ్, సుజాతలు విద్యార్థులకు చక్కని బోధన పంపించారని పూర్తి చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి విజయలక్ష్మి, ఏపిపిసి అధ్యక్షులు శ్రీమతి స్వర్ణలత ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ సాబెర్ అలీ, గ్రామ పెద్దలు శంకరయ్య గౌడ్, శివప్రసాద్, సతీష్, రాజు, ప్రభు, సిఆర్‌పి విట్టల్, వెంకట్, జగన్, బాలు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా పడాలి

**వెల్దుర్తి ఏప్రిల్ 16 (జనం సాక్షి)**



వెల్దుర్తి మండలం బస్వాపురంలో వెలసిన శ్రీ భ్రమరాంబ సైట్ మల్లికార్జున స్వామి దేవాలయంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని భ్రమరాంబ సైత మల్లికార్జునుడికి వర్ష పశుపతి అభిషేకాన్ని శ్రీ మధుసూదననంద స్వామి చేతుల మీదుగా చేయడం జరిగింది. ఇలా చేయడం వల్ల సర్వేశ్వరుడు హర్షించి సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని ప్రగాఢంగా నమ్ముతారు అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.



## ప్రభుత్వం వెంటనే రైతులకు పెట్టుబడి సహాయం అందించాలి

### బిఆర్ఎస్ జిల్ల యువత కార్యదర్శి నాయికొటి భాస్కర్

**టేక్మాల్ జూలై 16 (జనం సాక్షి)**

వర్షంకాలం ప్రారంభమై నెల రోజులైన పెట్టుబడి సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు ప్రభుత్వం వెంటనే రైతులకు పెట్టుబడి సాయం అందించాలని బిఆర్ఎస్ జిల్లా యువత కార్యదర్శ నాయికోటి భాస్కర్ అన్నారు. ప్రభుత్వం కాలయాపన కోసం రైతుల అభిప్రాయ సేకరణ అంటు రైతులను మభ్యపెడుతున్నారు. గత ప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు రైతుబంధు ఇచ్చింది, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా అంటూ ఎకరాకు15000 ఇస్తామంటూ ఎన్నికల సమయంలో మోసపూరిత మాటలు చెప్పి ఇప్పుడు కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. కౌలు రైతులకు కూడా ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామి ప్రకారం వారిని గుర్తించి వారికి కూడా పెట్టుబడి సాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

### కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న

**బిజినేపల్లి జులై 16 (జనం సాక్షి)**

ఊట కుంట చుట్టూ కంచె ఏర్పాటు చేసుకున్న వేముల శ్రీనివాస్‌పై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని కెవిపిఎల్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. శనివారం మండల పరిధిలోని వడ్డేమాన్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ కూడలిలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమి ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నంది వడ్డేమాన్ గ్రామం ఆవులోని కుంట శికం భూమి సర్వేనెంబర్ 381లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించుకొని 30 సంవత్సరాల క్రితం రైతులు బోర్లు వేసుకున్న దౌర్జన్యంగా బోర్లు గుంజుకోవడం జరిగిందని కేఎల్ఐ కాల్వకు ప్రభుత్వం డబ్బులు చెల్లించిన అ వ్యక్తి కాలువ దగ్గర




ప్రజలు రాకపోకలు కొనసాగించకుండా ఫినిషింగ్ ఏర్పాటు చేసి గేటు పెట్టడం జరిగింది. అలా పెట్టడం వల్ల ప్రభుత్వ సొమ్ము ఆక్రమణకు గురి చేస్తున్నాడని నెల రోజుల నుండి పోలీస్. రెవెన్యూ. ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌కు గ్రామ దళితులు ఫిర్యాదు చేసిన పరిష్కారం కాకపోవడం చాలా దారుణం అని అన్నారు. గత ప్రభుత్వంలో కాకతీయ మిషన్ కింద ఊట కుంట నిర్మాణం చేపట్టిన(ఆవు లోని కుంట) చెరువును ఆ వ్యక్తి ధ్వంసం చేయడం జరిగింది వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు అధికారులు స్పందించకుంటే కెవిపిఎస్ తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తమ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కుంట అలుగును నిర్మాణం వెంటనే చేపట్టాలని ఫినిషింగ్ కంచెను తీసివేయాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు ఎస్సీ రైతుల భూములు. పేదరికం ఆసరా చేసుకొని వాళ్ళ భూములు గుంజుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజకీయ పలుకుబడి చూసుకొని కొంతమంది రైతులను బెదిరిస్తున్నాడని అది సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి. సుదర్శన్, చిన్న, కుర్మ శ్రీనివాస్ రత్నయ్య, సుబ్బయ్య, శేఖర్, రమేష్, రాములు, కుమార్, బంగారయ్య, శాంతయ్య, లక్ష్మయ్య, చంద్రాయ, వేంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాల నుంచి నష్టపోకుండా చర్యలు చేపట్టాలి



**వనపర్తి బ్యూరో జూలై 16 (జనంసాక్షి)**

ప్రజలు భారీ వర్షాలకు నష్టపోకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ, సిపిఐ అనుబంధ ఏఐటియుసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే శ్రీరామ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఐదు రోజులపాటు భారీ అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో పలు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులు, కుంటలు, కెఎల్ఐ, భీమా, జూరాల కాలువలు దెబ్బతినకుండా కాపాడాలి అన్నారు. మిషన్ భగీరథలో పనులు నాణ్యవంతంగా జరగలేదన్నారు. పానగల్ మండలం కేతేపల్లి లో 100 ఎకరాల ఆయకట్టు గల గుండ్ల చెరువు తూములు సరిగా లేవన్నారు. చెరువు, కుంటల కట్టలు, పంట, పాటు కాలువలు వెంటనే మరమ్మత్తు చేయాలన్నారు. ప్రాజెక్టుల కాలువల్లో జమ్ము, మట్టి పేరుకుపోయిందని, కాల్వల గట్లు దెబ్బతిన్నాయని, నీరు వదిలితే తెగిపోయే పరిస్థితి ఉందన్నారు. వర్షపు నీరు ప్రతి చుక్కను విడిచిపెట్టి తాగు నీటికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలామంది పేదలు ఇల్లు కట్టుకుని స్తోమత లేక శిథిలమైన ఇళ్లలోనే నివాసం ఉంటున్నారని, సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లుఇచ్చి నీడ కల్పించాలన్నారు. వర్షాలకు పారిశుద్ధ్యం పలు రకాల రకాల జబ్బుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. వాటర్ క్లోరినేషన్, తాగునీటి పైపుల లీకేజీల మరమ్మత్తు చేయాలన్నారు. సిపిఐ అనుబంధ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**మల్దకల్ జులై 16 (జనంసాక్షి)**

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం మల్దకల్ మండలంలోని వివిధ గ్రామంలోని సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. మల్దకల్ మండలానికి చెందిన 17 మంది లబ్ధిదారులకు 5 లక్షల 11 వేల రూపాయలు మంజూరైనది. బీసన్నా గౌడ్,కు చికిత్స నిమిత్తం 60000 రూపాయల, ఆంజనేయులు కు చికిత్స నిమిత్తం 60000 రూపాయల, శ్రీకాంత్ రెడ్డి కు చికిత్స నిమిత్తం 60000 రూపాయల, విక్రమ్‌కు చికిత్స నిమిత్తం 45000 రూపాయల, మహేశ్వరీ కు చికిత్సనిమిత్తం 37500 రూపాయల, లక్ష్మి కాంత రెడ్డికు చికిత్సనిమిత్తం 33000 రూపాయల,



తిరుమల్‌కు చికిత్సనిమిత్తం 32500 రూపాయల, శ్రీకాంత్ రెడ్డికు చికిత్సనిమిత్తం 28500 రూపాయల, భాస్కర్‌కు చికిత్సనిమిత్తం 27000 రూపాయల, నర్సింహులుకు 25500 రూపాయల, రాముడుకు నిమిత్తం 21000 రూపాయల, సరస్వతికు 18500 రూపాయల, గోవిందుకు చికిత్సనిమిత్తం 15000 రూపాయల, హనుమంతు కు నిమిత్తం 15000 రూపాయల, మిషేకుకు చికిత్సనిమిత్తం 13000 రూపాయల, సలీం పాషాకు చికిత్స నిమిత్తం 12000 రూపాయల, మనీషాకు చికిత్స నిమిత్తం 7500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్ మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సత్యారెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, తూంకృష్ణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నారాయణ, గోపాల్ రెడ్డి, వెంకటన్న ,కురుమన్న, భారత్ రెడ్డి, మధు సవారన్న,ఆంజనేయులు భాస్కర్, రామకృష్ణ, లక్ష్మన్న, ఎల్లప్ప, రంజిత్, చిన్నయ్య, మహేష్, కేశవన్న గౌడ్, వెంకటేశ్వర్, నర్సింహులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టుమీనయ్య పీర్లను దర్శించుకున్న నందిమల్ల అశోక్ దంపతులు



**వనపర్తి, జూలై16 (జనంసాక్షి):**

మొహర్రం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టపై వెలిసిన గట్టుమీనయ్య పీర్లను జిల్లా బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల శారద ,అశోక్ మంళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నందిమల్ల అశోక్ మాట్లాడుతూ లోకకళ్యాణం కోసం అమరులైన ఇమామ్ హుస్సేన్ సోదరుల త్యాగాల ఫలితమే పీర్లపండుగ అని, గట్టుమీణయ్య పీర్లు మహిమాన్వితమైన పీర్లు అని అన్నారు. హిందూ ముస్లింలు సోదరభావంతో కలసిమెలసి పీర్లపండుగచేసుకొని ఐక్యమత్యాన్ని చాటుతారని అన్నారు. మున్సిపల్ అధికారులు,ప్రజాప్రతినిధులు పీర్లు నిలిపే ప్రాంతాన్ని అభివృద్ధి చేసి భక్తులకు సౌకర్యాలు కలిపించే చర్యలు తీసుకోని మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించే కృషి చేయాలని కోరారు.



# కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వర్లు

**వనపర్తి బ్యూరో జులై16 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా ఎస్‌డిఎం లా కళాశాలల్లో కొత్త క్రిమినల్ చట్టాల గురించి సోమవారంనాడు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఎన్ వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ (లీగల్‌బ్యూరో)యూ జిసి, డాక్టర్ ఎన్ రాంప్రసాద్, చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఆఫ్ లా, పాలమూరు విశ్వవిద్యాలయం వారు పాల్గొని కొత్త క్రిమినల్ చట్టాల గురించి వారి అమూల్యమైన సందేశం తొ లా విద్యార్థులకు అవగాహన కల్పించారు, కళాశాలలో ఉండే విద్యార్థులను కళాశాలలో సౌకర్యాలను అన్నిటిని పరిశీలించి, చాలా అద్భుతంగా ఉన్నాయి వీటన్నింటినీ సద్వినియోగం చేసుకోవాలి అన్ని వారు విద్యార్థులతో మాట్లాడారు, రాబోయే రోజుల్లో కాలేజీ యొక్క పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా మీరు కష్టపడాలి వచ్చే విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండాలి అని సూచించారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి నటువంటి కె భాస్కర్, సెక్రటరీ ఆఫ్ ఎస్‌డిఎం లా కళాశాల వనపర్తికి విద్యార్థులు అభినందనలు తెలిపారు




# పెబ్బేరు పిహెచ్‌సి 30 పడకల విస్తీర్ణం పట్ల హర్షం

### కారుపాకుల వెంకట్ రాములు యాదవ్

**పెబ్బేరు జూలై 16 (జనం సాక్షి)**

పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 30 పడకల విస్తీర్ణం పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. పెబ్బేరు ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకల ఆసుపత్రిగా మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది. గత పది సంవత్సరాల బారాస ప్రభుత్వంలో చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు నెలలో చేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గం పై ప్రత్యేక అభిమానంతో 30 పడకల ఆసుపత్రి గా మంజూరు చేసినందుకు హర్షం తెలిపారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి మినిస్టర్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోద రాజనర్సింహ కు ధన్యవాదాలు తెలిపారు. పెబ్బేరు పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పెబ్బేరు పట్టణ మండల ప్రజలకు మేలు జరుగుతుంది కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, రాంపురం సహదేవుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మణ్యం,ఆశన్న నాయుడు, తోమలపల్లి కృపాకర్ రెడ్డి,భారత్ కుమార్, బున్యదిపురం నరేందర్,పబ్బ విజయ్ వర్ధన్ గౌడ్,వెంకట్ రెడ్డి, గుర్రం గడ్డ రాజు రెడ్డి,గుడిసె రమేష్ పాల్లెం జగదీశ్వర్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ సమతుల్యతకు చెట్లు ఎంతగానో దోహదపడతాయి

### ఈవో బలరాం రెడ్డి

**వెల్దుర్తి జూలై 16 (జనం సాక్షి)**

చెట్లు ప్రగతికి మెట్లు అన్న నానుడి విధంగా భవిష్యత్ తరాలకు పచ్చదనాన్ని అందించాలంటే ఇప్పటినుండి ప్రతి ఒక్కరూ విధిగా ఐదు చెట్లు నాటాలని వెల్దుర్తి ఈవో బలరాం రెడ్డి అన్నారు. మంగళవారం రోజు పంచాయతీ ఆవరణలో ఆయన ఉపాధి హామీ సిబ్బందితో కలిసి గ్రామస్తులకు పూల మరియు పండ్ల మొక్కలను పంపిణీ చేయడం జరిగింది ఇచ్చిన మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఆయన గ్రామస్తులను కోరారు. పర్యావరణ సమతుల్యతకు చెట్లు ఎంతగానో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో వెల్దుర్తి పంచాయతీ పరిధిలో సుమారు 5000పై చిలుక మొక్కలు నాటుతందుకు సర్వం సిద్ధం చేసుకున్నామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు విధిగా ఐదు మొక్కలు నాటాలని అప్పుడే భూతాపం తగ్గుతుందని ఆయన అన్నారు.



## ఎస్సై రాజశేఖర్‌ని సన్మానించిన సంగమేశ్వర్ పాటిల్

**నాగిల్ గిద్ద, జులై 16 (జనం సాక్షి )**

మానూర్ మండలం ఎస్సై గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రాజశేఖర్‌కు మంగళవారం యూత్ కాంగ్రెస్ నాయకులు సంగమేశ్వర్ పాటిల్ శాలువా, పులమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సంగమేశ్వర్ పాటిల్ మాట్లాడుతూ..సమస్యలపై పలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. మనూర్ మండలం పరిధిలో శాంతిభద్రతలు కాపాడుతూ చట్టాల పైన ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. స్థానిక ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎలాంటి ఇబ్బందులూ ఉన్న వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. వారితో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవ చౌదరి,మానూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ రావు పటేల్,పండరి రావు, ఎల్గోయి మాజీ సర్పంచ్ జగదీష్ రెడ్డి, నాగేందర్, సునీల్, స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## నేషనల్ లెవెల్ కరాటే టోర్నమెంట్‌లో బంగారు పతకం సాధించిన విద్యార్థులు

**మక్తల్ జూలై 16 (జనంసాక్షి)**



నేషనల్ లెవెల్ కరాటే టోర్నమెంట్‌లో విద్యార్థులు బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించినట్లు కరాటే వ్యవస్థాపకులు సలాంబిన్ ఉమర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మఖ్తల్ డ్రాగన్ షోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ విద్యార్థులు కర్ణాటక రాష్ట్రంలోని దావనగిరిలో నేషనల్ లెవెల్ కరాటే టోర్నమెంట్ లో పాల్గొని బంగారు, వెండి, కాంస్య పథకాలను సాధించారని తెలిపారు. కుమతి విభాగంలో బంగారు పథకాలు సాధించిన దీక్షిత, నిహాల్, మాయా, అక్షయ్, అక్షయ సాధించారు. కటామి విభాగములో నాగేశ్వరి, అక్షయ, కన్నయ్య లు వెండి పతకాలు సాధించారని వీరిని సర్టిఫికెట్ మరియు షీల్డ్ లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరాటే వ్యవస్థాపకులు డ్రాగన్ షోటోకన్ కరాటే డు స్పోర్ట్స్ స్టైల్ చీఫ్ సలాంబిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ సి. అంబ్రేష్, వైస్ప్రెసిడెంట్ కె. అంజన్ ప్రసాద్, ఊషు సెక్రటరీ టోర్నమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ సలీం, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొహరం పండుగకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు

**మఖ్తల్ జూలై 16 (జనంసాక్షి)**

మొహరం పండుగ సందర్భంగా ఉట్కూర్‌లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని సిఐ చంద్రశేఖర్ తెలిపారు. మొహరం పండుగ కు నారాయణపేట జిల్లా ఫోర్స్ తో పాటు ఉమ్మడి జిల్లా నుండి వచ్చిన మొత్తం 150 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి ఉట్కూర్‌లోని రైతు వేదికలో బందోబస్తుకు వచ్చిన పోలీసులకు సిఐ చంద్ర శేఖర్, ఎస్ఐ నవీద్‌లు భద్రతాపరమైన సూచనలు చేశారు. ఉట్కూర్ టౌన్‌లో బందోబస్తును మూడు సెక్టార్లుగా విభజించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది అని బందోబస్తు ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బంది సంయమానం పాటించాలని, ఎవరికి ఎక్కడ కేటాయించిన స్థలంలో వారు విధులు నిర్వర్తించాలని సూచించారు. పిర్ల చావడి, మజీద్ ల దగ్గర, ప్రధాన చౌరస్తాలో పోలీస్ పికెట్స్, పీర్ల ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ డైవర్షన్, మొబైల్ పెట్రోలింగ్, ఫుట్ పెట్రోలింగ్ మొదలగు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నందున దొంగతనాలు జరగకుండా, ఆకతాయి నుండి మహిళల రక్షణ గురించి మఫ్టిలో పోలీసులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలంతా కుల మతాల కతీతంగా ఉత్సాహంగా పండుగ జరుపుకోవాలని, ప్రజలు పోలీసు వారికి సహకరించాలని సిఐ విజ్ఞప్తి చేశారు. అలగే సోషల్ మీడియా పై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని



ఇతరులకు ఇబ్బందులు కలిగే విధంగా ఎలాంటి అనుచిత పోస్టులు వైరల్ చేయరాదని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి సత్యనారాయణ, ఉట్కూరు ఇన్చార్జ్ ఎస్సై ఎండి నవీద్, మాగనూరు ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్, పోలీసు సిబంది పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 26 వేలు అమలు చేయాలి

### మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 16(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివకుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, నరేంద్ర మోడీ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ గా తీసుకరావడం




కార్మిక హక్కులను కాలరాయడమే అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపల్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనాలు 26వేల రూపాయలు అమలు చేయాలన్నారు. కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చెయ్యాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు విధి నిర్వహణలో మరణిస్తే ఆ కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అమలు చేయాలన్నారు. కార్మికులు మరణిస్తే దాన సంస్కారాల ఖర్చులు 30 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా కార్మికులని పెంచాలన్నారు. జాతీయ పండుగ సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, మున్సిపల్ కార్మికులు, మల్లేష్, ఆంజనేయులు, భాస్కర్, రాముడు బాలస్వామి, నరసింహ కార్మికుల తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో సంభవించే వ్యాధులకు మెరుగైన వైద్యం అందించాలి



### బహుజన సేన జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య

**గద్వాల నడిగడ్డ, జులై 16 (జనం సాక్షి)**

వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులు మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగు, జలుబు, దగ్గు, కలరా, అతిసార మొదలగువ్యాధులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ శశికళ కు మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా బహుజన జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగుల పట్ల పై నిర్లక్ష్యం వహించే ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్స్ వైద్యులపై చర్యలు తీసుకోవాలని అని అన్నారు. జిల్లా, మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు డాక్టర్లు సరైన సమయానికి రావట్లేదని వివిధ గ్రామాల ప్రజలు మాకు తెలిపారని డిఎంహెచ్ఓ కి వివరించారు. మండలం కేంద్రంలో ఉన్న వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన వసతులు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జిల్లాలో ఉన్న వివిధ డయాగ్నొస్టిక్ సెంటర్ అధిక ధరలు వసూలు చేస్తున్నారని,డయాగ్నొస్టిక్ సెంటర్ బయట ధరల పట్టిక బోర్డు ఉన్న ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మనగారి రమేష్, బీచుపల్లి, అశోక్, రాముడు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన టీచర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

**మక్తల్ జూలై 16 (జనంసాక్షి)**



మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న అనురాధకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ హిందీ విభాగంలో గౌరవ డాక్టరేట్ పట్టా పొందింది. మంగళవారం మఖ్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో అనురాధ హేమసుందర్‌ను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం అనిల్ గౌడ్, పీఆర్టీయూ నాయకులు ఎల్లప్ప టీచర్, తిరుపతి ,లక్ష్మారెడ్డి, రమేష్ కుమార్ గాయత్రి పాల్గొన్నారు.

## రుణమాఫీలో షరతులెందుకు

### తెలుగుదేశం పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి

**మఖ్తల్ జూలై 16 (జనంసాక్షి)**



రుణమాఫీలో షరతులు ఎందుకని తెలుగుదేశం పార్టీ పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఎలాంటి నిబంధన లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. ఆ మాట మరిచి కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పాటు అయిన తర్వాత రేషన్ కార్డు ఉన్న రైతులకు కొన్ని షరతులు విధించి వారికే రుణమాఫీ చేస్తామని చెప్పడం సరియైన పద్ధతి కాదన్నారు. ఎందుకంటే 100 ఎకరాలు ఉన్న రైతుకు రేషన్ కార్డులు ఉన్నవి బీద రైతుల రెండెకరాలు, మూడు ఎకరాలు, ఐదు ఎకరాల బీద రైతులకు రేషన్ కార్డులు ఇంతవరకు అందలేదు. అలాగే చాలా బ్యాంకులు లోన్ రికవరీ చేసి లోన్ కొత్తగా ఇచ్చినట్లు బ్యాంకులు చేసిన తప్పిదం వల్ల చాలామంది బీద రైతులు బలవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పాటుచేసిన వెంబడి రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి రేషన్ కార్డులు ఊసే లేదు. ఇప్పుడు రేషన్ కార్డు అని మరీ నిబంధనలు పెట్టి చాలామంది బీద రైతుల రుణమాఫీ ఎగగొట్టే ప్రయత్నం చేస్తుంది. ఇలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగా వ్యవహరిస్తే రైతు పక్షపాతిగా రైతుల రుణమాఫీ అయ్యేవరకు తెలుగుదేశం పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.

# రోడ్డు మరమ్మతులు ప్రారంభం



పెబ్బేరు జూలై 16 (జనం సాక్షి)

పెబ్బేర్ పట్టణ పరిధిలో రోడ్డుమారుమతులు పునర్ ప్రారంభించారు. గతంలో మున్సిపల్ పరిధిలో వనపర్తి రోడ్డు సుభాష్ చౌరస్తా నుండి పిజెపి కెనాల్ వరకు డ్రైనేజీతోపాటు రోడ్డు మరమతులకు రెండు కోట్ల మంజూరు అయ్యాయి. అదేవిధంగా నాచహల్లి నుండి పెబ్బేరు పిజెపి కెనాల్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి 15 కోట్లు మంజూరయ్యాయి. ఇటీవల రోడ్డు మరమ్మతులు చేస్తున్నప్పటికీ పెబ్బేరు పట్టణంలో సాంస్కృతి పెట్రోల్ బంకు నుండి సుభాష్ చౌరస్తారకు రోడ్డు ముందలమేయంగా మారింది. దీంతో ప్రమాదాల బారిన చాలామంది ఇబ్బందులు ఎదుర్కున్నారని మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కరెస్వామి ఆరోపించారు. ఈ దిశలో ఆర్అండ్బి అధికారులకు పలుమార్లు విన్నవించినప్పటికీ ధర్నా చేస్తామని హెచ్చరించారు. దీంతో మంగళవారం ఆర్ అండ్ బి అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గత టిఆర్ఎస్ లో పెబ్బేరు పట్టణ అభివృద్ధి నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టారని ప్రభుత్వం మారడంతో చేస్తున్న పనుల్లో జాపిం జరిగిందని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా టాప్ ఐడిసి కింద మంజూరైన రెండు కోట్ల 80 లక్షలతో పట్టణంలో రోడ్డు నిర్మాణం, ఇరువైపులా డ్రైనేజీ చేపట్టడానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, పనులు అప్పగించడానికి జాప్యం జరుగుతుందని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రజలు అవసరాలకు అనుగుణంగా నిర్మాణాన్ని వేగవంతం చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు..

### జమ్మి చెట్టు తొలగింపు

దుర్గాదేవికి ఆరాధ్య దైవంగా పిలువబడే జమ్మి చెట్టు ప్రధాన రహదారికి అడ్డంగా ఉండడంతో అట్టి చెట్టును తొలగించారు. సాధారణంగా చెట్లను తొలగించి పరిపాటని దైవంగా భావించే చెట్టుకు మున్సిపల్ చైర్మన్ కరుణ శ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, కమిషనర్ ఆదిశేషు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చెట్టును తొలగించారు. తొలగించిన జమ్మి చెట్టును శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో పునర్ ప్రతిష్టించే ప్రక్రియను హిందూ వాహిని జాగృతి సంస్థ తీసుకున్నారని తెలిపారు. పట్టణ ప్రజలు అంతా మంచి జరగాలని, వారు అభిలాషించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోటీ మేకల ఎల్లయ్య వేణు యాదవ్, గౌని వేమారెడ్డి, బలరాం, హనుమంత్ రెడ్డి, ఆర్టిస్ట్ వేణు, పూజారి నవీన్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# టెక్కలయ్య దర్గాను పరిశీలించిన మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్

వనపర్తి, జూలై16 (జనంసాక్షి):

వనపర్తి జిల్లా పరిధిలోని కొత్తకోట మండల కేంద్రంలో గల టెక్కలయ్య ఉరఫ్ హజరత్ వాహెద్ షా ఖాద్రి దర్గాను మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పొగాకు విశ్వేశ్వర్ మంగళవారం సందర్శించి అక్కడి ఆవరణలోని స్థితిగతులను పరిశీలించారు. వచ్చే నెల జరిగే టెక్కలయ్య దర్గా ఉర్సు సందర్భంగా దర్గా ఆవరణలో సీసి రోడ్డు వేయుటకు స్థల పరిశీలన చేశారు. కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని శివారులో వెలసిన హజరత్ వాహెద్ షా ఖాద్రి (టెక్కలయ్య దర్గా) ఉర్సు ఉత్సవాలు వచ్చే నెల అనగా ఆగస్టు 25న ఉన్నందున,దర్గా చుట్టు పక్కల మున్సిపల్ నిధుల నుండి సీసీ వేసి భక్తులకు సౌకర్యం కల్పించాలని ఉర్సు నిర్వాహకులు, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు హజ్రత్ పాష చేసిన విజ్ఞప్తి మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ భర్తయైన విశ్వేశ్వర్ ఉర్సు నిర్వాహకులు



రిటైర్డు ప్రధానోపోధ్యాయులు హజ్రత్ పాష చేసిన విజ్ఞప్తి మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ భర్తయైన విశ్వేశ్వర్ దర్గాను సందర్శించారు .ఈ సందర్భంగా పాషా ఖాద్రి మాట్లాడుతూ మున్సిపల్ పాలకమండలి ఏర్పడిన తర్వాత మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్ మున్సిపాలిటీ నిధుల నుండి ఇప్పటి వరకు దర్గా ముందు పైపులు వేసి,సీసీ మరియు మట్టి రోడ్డు వేసి భక్తులకు సౌకర్యం కల్పించి, దర్గా లోపల ప్రత్యేక షెడ్డు నిర్మించారని అన్నారు. అందులో సీసీ రోడ్డు వేయించి,కూడా భక్తుల కోసం టాయిలెట్స్, రూంలు నిర్మించి, ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసి దర్గా ప్రాంతంలో లో ఓల్తేజి సమస్యను తీర్చారని గుర్తు చేశారు. అంతే కాకుండా గతంలో మాజీ ఎమ్మెల్లె ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారంతో కాంపౌండ్ నిర్మించుకుని ఇతర సౌకర్యాలు పొందామని గుర్తు చేశారు.టెక్కలయ్య స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారికుంటాయని అన్నారు. ఇదిలా ఉండగా దర్గా ఆవరణలో మున్సిపల్ నిధులు మంజూరు చేసి ఎల్ టైపులో సీసీ రోడ్డు వేయించి తమ వంతు సహకారం అందిస్తామని మాజీ జడ్పీటీసీ పొగాకు విశ్వేశ్వర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా మైనోద్దిన్, రాములు యాదవ్, ఓల్గుమన్ తిరుపతయ్య, కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్, తహెసీన్ వహీద్ అలీ, బీఆర్ఎస్ నేతలు అబ్దుల్ వహాబ్లు పాల్గొన్నారు.

# అట్టహాసంగా పాలెం డిగ్రీ కళాశాల అటానమస్ సక్సెస్ మీట్

## అరుదైన విజయం- ఘనమైన నివాళి అని అభివర్ణించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. విద్యా రాణి

బిజినపల్లి జూలై 16 (జనం సాక్షి)

మండల పరిధిలోని పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు ఈ నెల 10న యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ (యుజిసి) అటానమస్ (స్వయం ప్రతిపత్తి) హోదాను ప్రకటించిన సందర్భంగా కళాశాలలో విజయోత్స వ సంబరాలు అట్టహాసంగా నిర్వహించుకుంటు న్నారు. దానిలో భాగంగానే మంగళవారం కళా శాలలో విజయోత్సవ సమావేశంను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్. విద్యా రాణి అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల నివేదిక తెలుపుతూ నాగర్ కర్నూలు జిల్లాలో ఏకైక అటానమస్ హోదా పొందిన కళాశాలగా ఒక ప్రత్యేకమైన అరుదైన విద్యాస ంస్థగా 2024 -29 వరకు ఐదేళ్ల పాటు అటానమస్ హోదా కొనసాగుతుందని ఈ అవ కాశం నాగర్ కర్నూలు జిల్లా విద్యార్థులు ఉపయోగించుకోవాలని అందుకు సహకరించిన ప్రో. మనీష్ జోషి, సెక్రటరీ, యుజిసి, త్వరలో రూ. 5.35 కోట్లతో గర్ల్స్ హాస్టల్ నిర్మాణం జరు గుతుందని కమిషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యు కేషన్, తెలంగాణ శ్రీ దేవసేన ఐఏఎస్ హామీ



ఇచ్చినందున వారికి మరియు జాయింట్ డైరెక్టర్ లు ప్రో. యాదగిరి ప్రో. రాజేందర్ సింగ్, అందుకు సహకరించిన సిబ్బంది, విద్యార్థులు, పూర్వ విద్యార్థుల వల్లే ఇది సాధ్యమయ్యిందని ధన్యవాదాలు తెలుపుతూ ఈ విజయం తమ బాధ్యతను పెంచిందని, అందుకు నిరంతరం కృషి చేస్తామని, ఈ సమిష్టి విజయం పాలెం సుబ్బయ్య కి అంకితమని వారి సందేశం లో తెలిపారు. త్వరలో 4 ఇయర్స్ ఇంటిగ్రేటెడ్ డిగ్రీ కూడా ప్రవేశ పెట్టబోతున్నామని తెలిపారు. ఈ సమావే శమునకు ముఖ్యఅతిథిగా డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ మరియు చైర్ పర్సన్, బోర్డు ఆఫ్ స్టడీస్, డిపా ర్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్, సీనియర్ ప్రొఫెసర్ డి. కరుణ సాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో పాఠాలు శ్రద్ధగా వినాలని వారి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని పిలుపునిచ్చారు. అటానమస్ మరియు గర్ల్స్ హాస్టల్ తీసుకురావడంలో కృషి చేసిన ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్. విద్యా రాణి మరియు వారికి సహకరించిన అధ్యాపక, అధ్యా పకేతర బృందాన్ని అభినందించిన అనంతరం ప్రిన్సిపాల్ కోరిక మేరకు కళాశాల బృందంను ప్రొఫెసర్ కరుణ సాగర్ చేతుల మీదుగా శాలు వాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ పి. శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ లావ ణ్య నాగరాజు, గాడి సురేందర్, మల్లికార్జున్, శాం ద టీచరు పూర్వ విద్యార్థులు, మరియు నగర్క ర్నూల్ జిల్లాల్లోని వివిధ డిగ్రీ కళాశాలల ప్రిన్సి పల్స్, అధ్యాపకులు, మీడియా, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకు ముందు కళాశాల అలుమి ని (పూర్వ విద్యార్థుల సంఘం) మరియు సిపిడిసి కమిటీలతో సమావేశం నిర్వహించి తగు సూచనలు పొందుపరిచారు. అనంతరం ప్రిన్సిపా ల్ డా. విద్యా రాణి మాట్లాడుతూ అటానమస్ రావడానికి సహకరించిన కళాశాల పూర్వ విద్యార్థుల సంఘానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తూము షెటర్ను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు

మల్దకల్ జులై 16 (జనంసాక్షి)

ర్యాలంపాడు రిజర్వాయర్ నుండిఇటిక్యాలకు వెళ్ళే కాలువలో కుర్తి రావులచెరువు గ్రామం శివారులో ఉన్న తుమ్ దగ్గర నుండి,నీటిని నాగర్ దొడ్డి రిజర్వాయర్ కి మళ్లించాలని అనే ఉద్దేశంతోకుర్తి రావుల చెరువు గ్రామం శివారులో ఉన్న తుమ్ దగ్గర షీటర్,ను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసంచేసి నీళ్లను మళ్లించినారని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్య ప్రకాశ్ రెడ్డి ఫిర్యాదు మేరకు మంగళవారం మల్దకల్ ఎస్సై సురేష్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# గ్రూప్ ఇన్సూరెన్స్ 50 వేల నుండి 15 లక్షలు

## యాఫీ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ ఎస్. బి. శ్రీనివాసచారి

గద్వాల నడిగడ్డ, జూలై 16 (జనం సాక్షి)

ఎల్ఐసి ఏజెంట్ల గ్రూప్ ఇన్సూరెన్స్ 50 వేల నుండి 15 లక్షల వరకు తీసుకువచ్చిన ఘనత రియాఫీ దేనని లియాఫీ ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ ఎస్బి. శ్రీనివాసచారి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని మంగళవారము ఎల్ఐసి ఏజెంట్ల సర్వసభ్య సమావేశంలో ఎస్బి శ్రీనివాసచారి మాట్లాడుతూ ప్రతి ఏజెంటు కష్టపడి పని చేస్తే ఫలితం ఉంటుందన్నారు. లియాఫీలో సంవత్సరానికి 500 రూపాయలు కడితే 25 వేల ఇన్సూరెన్స్ ఉంటుందని అది కేవలం బియాఫీలో సభ్యత్వం తీసుకున్న వారికి ఉంటుందని, ఇటువంటి సౌకర్యం ఎక్కడా లేదని ఒక్క లియాఫీలోనే ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ డివిజనల్, జోనల్ ఆల్ ఇండియా నాయకులు గద్వాల ఈ ఆఫీస్ లియాఫీ అధ్యక్షుడు మల్లికార్జున్ గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రజాక్ ,ప్రధాన కార్యదర్శి బాబా ఉస్మాన్ అలీ,కోశాధికారి మురళీకృష్ణ, వై. శ్రీనివాసరెడ్డి, ఉప్పేర్ వెంకటేష్, అల్లాపాడు వెంకటేష్, పెద్ద ఇస్మాయిల్, రాఘవ గౌడ్, బి. శ్రీనివాసరెడ్డి, చారి ఏజెంట్లు పాల్గొన్నారు.



# బదిలీపై వెళుతున్న హెచ్ఎంకు ఘనంగా వీడ్కోలు

మాగనూర్ జూలై 16 (జనం సాక్షి):

మాగనూరు మండలం పెగడబండ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గ్రామంలో హెడ్మాస్టర్గా పని చేసి బదిలీపై వెళు తున్న ఎచ్ఎంపి నరేందర్ ను గ్రామస్తులు మంగళవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ప్రమోషన్లో భాగంగా కృష్ణా మండలం కున్సీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు బదిలీపై వెళ్లారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామ పెద్దలు యువకులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నరేందర్ పాఠశాలకు ఎనలేని సేవ చేశారని కొనియాడారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థులను ఎంతో మెరుగైన విద్యను అందించారని విద్యార్థులతో విడదీయలేని బంధం ఏర్పరుచుకున్నారనీ అన్నారు. పెగడబండ ప్రాథమిక పాఠశాలను జిల్లా స్థాయిలో పేరు తీసుకొచ్చారని విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు, విద్యార్థులు మీలాగా మాకు ఇలాంటి టీచర్ ఇంకెవరు రాలేరని విద్యార్థులు కంటతడి పెట్టుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ ఉప సర్పంచ్ నరసింహారెడ్డి, పి నర్సిరెడ్డి, బుచ్చయ్య శెట్టి, రామకృష్ణారెడ్డి, శ్రీధర్ రెడ్డి, గ్రామ యువకులు: గోవిందు, గోపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లక్ష్మి, సి మహాదేవ్, శ్రీవిద్య, నారాయణరెడ్డి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణ పరిశుభ్రతను పట్టించుకోని ప్రత్యేక అధికారి

- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు
- చదువు కోసం దుర్గంధం వాసన భరిస్తున్న విద్యార్థులు
- గర్భిణీ స్త్రీలు మధ్యాహ్నం భోజనం చేయాలంటే బురద దాటాల్సిందే

**వీపనగండ్ల ,జులై 16 (జనంసాక్షి)**

వీపనగండ్ల మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రంలో చదువుకోవడానికి విద్యార్థులు అనేకమైన ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల చుట్టుపక్కల పెంటదిప్పలు, పాఠశాల ముందు వర్షపు నీళ్లు నిలువ ఉండడంతో పాఠశాలలోకి వెళ్లాలి అంటే బురదలో కాళ్లు పెడితే తప్ప పాఠశాలలోకి వెళ్లే పరిస్థితి లేదని విద్యార్థుల తల్లిదండ్రులు,కాలనీవాసులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు మాదిగ మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలకు మరియు అంగన్వాడి కేంద్రానికి




చదువుకోవడానికి విద్యార్థులు మరియు అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న చిన్నారుల అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. పాఠశాల చుట్టూ ఉన్న పెంటదిప్పలతో వస్తున్న దుర్వాసన గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల కేంద్రానికి ప్రత్యేక అధికారి పాఠశాలలో నెలకొన్న సమస్యల గురించి ఎన్నిసార్లు విన్నవించిన చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలలో,అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులు అంగన్వాడి విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు విమర్శిస్తున్నారు. నీళ్ల



నిల్వ,పెంటదిప్పలు,పాఠశాల ముందు గడ్డి రేపుగా పెరగడంతో విష సర్పాలు పాఠశాల లోకి వస్తున్నాయని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారు మాత్రం పట్టించుకోవడం లేదు అని అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల పైన పర్యవేక్షణ లేకపోవడంతో తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపకుండా ప్రవేట్ పాఠశాల వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రానికి మధ్యాహ్నం భోజనానికి వచ్చే గర్భిణీ స్త్రీలు వర్షపు నీరు నిలవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అనుకోకుండా గర్భిణీ స్త్రీలకు ఏదైనా జరుగుతే ఎవరూ బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నించారు. గర్భిణీ స్త్రీలు భయంతోనే అంగన్వాడి కేంద్రానికి వస్తున్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రానికి వచ్చే విద్యార్థులు బురదలో జారిపడి అవకాశం ఉన్నందున ఉపాధ్యాయురాలు మరియు ఆయమ్మలు పిల్లలను తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధులు ప్రబలుతున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పిన కూడా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. గర్భిణీ స్త్రీలకు మరియు పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏదైనా హాని జరిగితే అధికారుల్ని బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేక అధికారి చొరవ తీసుకొని వెంటనే పెంటదిప్పలను, ఏపుగా పెరిగిన గడ్డిని మరియు ముళ్ళకంప చెట్లను వెంటనే తొలగించాలని లేకపోతే విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలిసి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బండారి విష్ణు,ఎం.ఎస్.ఎఫ్ మండల అధ్యక్షులు దయ్యాపు కృష్ణ,ఎమ్మార్పీఎస్ నాయకులు పాము నాగులు,మీసాల శివ,గడ్డమీద శ్రీరామ్,దయ్యాపు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 160 మంది పిల్లలకు ఒకే ప్రధానోపాధ్యాయులు

- పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

చిన్న చింతకుంట మండలం ఉంద్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే నియమించాలని మహబూబ్ నగర్ జిల్లా అదనపు కలెక్టర్ శివేందర్ ప్రతాప్ కు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారం పాఠశాల



విద్యార్థులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారాం మాట్లాడుతూ చిన్నచింత కుంట మండలం ఉంద్యాలలోని జడ్పిహెచ్‌ఎస్ హైస్కూల్లో 160 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులకు చదువులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పేదల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చి పేద పిల్లలకు ఉన్నత విద్యను అందించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. గత సంవత్సరంలో 8 మంది ఉపాధ్యాయులు ఉన్నరని, మొన్న జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో వారంతా బదిలీ అయ్యారని ప్రస్తుతం ఒక ఉపాధ్యాయులకు కూడా లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న ప్రధానోపాధ్యాయులు కూడా 20 రోజులలో పదవి విరమణ కాబోతున్నారని, అప్పుడు పాఠశాలలో ఉపాధ్యాయులు లేక మూతపడే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పెద్దలు, జిల్లా అధికారులు ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మొహరం పండుగ మత సామరస్యానికి ప్రతీక

- ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్
- అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంద్రకంటి వెంకటేష్

**వీపనగండ్ల, జూలై 16 (జనంసాక్షి)**

వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో మంగళవారం నాడు ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మొహరం పండుగ సందర్భంగా ఇంద్రకంటి వెంకటేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామాలలో జరిగే మొహరం పండుగను ప్రజలు అన్నదమ్ముల వలె చేసుకోవాలని సలహా ఇచ్చారు. మొహరం పండుగను హిందువులు కూడా భక్తిశ్రద్ధలతో పీర్లకు మాలీజ్ ముద్దలతో ప్రసాదం నైవేద్యం సమర్పించి పూజలు నిర్వహిస్తారని తెలిపారు. ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పరీక్షల సమయంలో విద్యార్థులకు పెన్నులు, పరీక్ష పాడ్ మరియు పేద విద్యార్థులకు సహాయం చేస్తున్నామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మీసాల మోహన్, రాములు, ఎండి మయూన్, బాలరాజు, కురుమయ్య లాడెన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించిన ఉపాధ్యాయురాలు సువర్ణ



**వీపనగండ్ల జులై 17 (జనం సాక్షి).**

వీపనగండ్ల మండల కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం అంగన్వాడి ఉపాధ్యాయురాలు దయ్యాపు సువర్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా సువర్ణ మాట్లాడుతూ... రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తుందని మరియు నాణ్యమైన ఆటపాటలతో కూడిన విద్యను అంగన్వాడి కేంద్రాల నుంచి బోధిస్తున్నామని తెలిపారు. అందుకే మండల కేంద్రంలోని తల్లిదండ్రులు రెండున్నర సంవత్సరాలు అయినా పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల అధ్యక్షురాలు సుగుణ భాయ్, ఎల్లమ్మ, సువర్ణ , వివిధ అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయురాలు, తల్లిదండ్రులు మరియు ఆయా దయ్యాపు. చెన్నమ్మ పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే విజయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు

**మానవపాడు, జూలై 16 (జనం సాక్షి)**

జోగులంబ గద్వాల జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ దామోదర్ రావు కర్నూలోని మంగళవారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుని పూల బొకే ఇచ్చి మర్యాదపూర్వంగా కలిసిన జోగు లాంబ గద్వాల జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఎల్ దామోదర్ రావు, అలంపూర్ డి ఈ సలాం, మానవపాడు డి ఈ ఆంజనేయులు కలిశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్లూరు నాగేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు

## తూము షెటర్‌ను ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు

**మల్దకల్ జులై 16 (జనంసాక్షి)**



ర్యాలంపాడు రిజర్వాయర్ నుండిఇటిక్యాలకు వెళ్ళే కాలువలో కుర్తి రావులచెరువు గ్రామం శివారులో ఉన్న తుమ్ దగ్గర నుండి, నీటిని నాగర్ దొడ్డి రిజర్వాయర్ కి మళ్లించాలని అనే ఉద్దేశంతోకుర్తి రావుల చెరువు గ్రామం శివారులో ఉన్న తుమ్ దగ్గర షీటర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసంచేసి నీళ్లను మళ్లించినారని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సూర్య ప్రకాశ్ రెడ్డి ఫిర్యాదు మేరకు మంగళవారం మల్దకల్ ఎస్సై సురేష్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



హైద్రాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మంగళవారం మంత్రులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

# కలెక్టర్ నాటిన మొక్కలకు రక్షణ కరువు

ప్రజాప్రతినిధులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అప్పటి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్. జిల్లా మాజీ జెడ్పి చేర్పర్సన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి. పుల్కల్ మాజీ ఎంపీపీ చైతన్య. ప్రత్యేకంగా హాజరై మొక్కలను నాటారు. 100 సంవత్సరాల్లో జరగని వృక్ష సందద కేవలం 9సంవత్సరాల కాలంలో సంగారెడ్డి జిల్లాలో తొమ్మిది లక్షల 36వేల మొక్కలను ఇప్పటికి నాటడం జరిగిందని అప్పుడు అన్నారు. వారు నాటిన మొక్కలకు రక్షణ కరువై పూర్తిగా ఏండిపోయిన సంఘటన గతంలో జరిగింది. వానాకాలం రావడంతో మరికొన్ని మొక్కలు తెచ్చి అక్కడక్కడా నాటారు వాటికి కూడా రక్షణ లేకపోయే సరికి ఆ మొక్కలు కూడా ఏండిపోయాయి అని గ్రామస్తులు వాపోతున్నారు. కానీ సింగూర్ లో మాత్రం పర్యావరణ పరిరక్షణకు నోచుకోవడం లేదు, ఈ చెట్లు ఎంతగానో దోహదపగతాయన్నాయి కావున ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరు చేట్లను వాటి పర్యావరణాన్ని పెంచాలి. చేట్లు పెంచడం పట్ల అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా ప్రజలకు స్వచ్ఛమైన గాలి వాన నీరు అందడంతోపాటు ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయి. అని అధికారులు చెపుతున్నరు పంచాయతీ సెక్రెటరీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు అని సంపద వనంలో మొక్కలను చూస్తేనే తెలుస్తోంది అని ప్రజలు వాపోతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని అతిపెద్ద ప్రాజెక్టు అయిన సింగూరు ప్రాజెక్టును చూసేందుకు దూర ప్రాంతాల ప్రజలు ఇక్కడికి వస్తూ పోతుంటారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే పర్యటకులకు ఇక్కడ చేట్లు పెంచడం ద్వారా పర్యాటకులకు సేద తీరడానికి మొక్కలు నాటితే సింగూర్ గ్రామ పంచాయితీ అధికారులు మాత్రం వాటిని పంటిచుకోకపోవడంతో ఆ మొక్కలు ఏండిపోయాయి.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో మహబూబ్ నగర్‌లో బీజేపీ జెండా ఎగరాల్సిందే

రాష్ట్ర ప్రభ్యుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని, కేంద్రం నుంచి వచ్చే పథకాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసి తదితర స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. నేను ప్రతి ఊరికి వస్తా ప్రతి కార్యకర్త గెలుపు కోసం కృషి చేస్తాననీ ఆమె హామీ ఇచ్చారు. తెలంగాణాలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అని ప్రజల్లో నమ్మకం కల్పించాలని, కార్యకర్తలు ఎవ్వరు కూడా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్లక్ష్యం చేయొద్దని ఆమె కోరారు. ఉపాధి హామీ నిధులు, ఆయుష్మాన్ భారత, విశ్వకర్మ వంటి వాటికీ నిధులు కేంద్రమే ఇస్తున్నదని ప్రజలకు వివరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించేందుకు పార్టీ తరపున ఒక ప్రతినిధిని నియమిస్తామన్నారు. గ్రామీణ ప్రాంత సమస్యలపై బిజెపి శ్రేణులు ప్రభుత్వంపై పోరాటాలు చేయాలని కార్యకర్తలకు అనుసూచించారు. అనంతరం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్‌జిలు మాట్లాడుతూ బూతు స్థాయి నుండి పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా కల్వర్టు

### మొదటి పేజీ తరువాయి..

మొదటి పేజీ తరువాయి..

కానీ అక్కడక్కడ అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి.అందులో భాగంగానే దుద్దెడ కల్వర్టు కూడా అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రమాదాలకు కేంద్ర బిందువుగా మారింది.సంబంధిత అధికారులు స్పందించి సత్వరమే ఔటర్ రింగ్ రోడ్డు పనులను, కల్వర్టు నిర్మాణం శరవేగంగా జరిపించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వాహనదారులు,చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తాం

**నాగర్ కర్నూల్ ఆర్సీ జూలై 16(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ప్రజల సౌకర్యం కోసం ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో నాగర్ కర్నూల్ నుండి వయా తూడుకుర్తి మీదుగా వనపర్తి వెళ్లే విధంగా ఏర్పాటు చేసిన బస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో అనేక రూట్లలో బస్సులను రద్దు చేయడం జరిగిందని వాటి వివరాలను తెలుసుకొని ప్రతి గ్రామానికి మళ్లీ బస్సు సౌకర్యం కల్పించే విధంగా అధికారులతో చర్చించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉచితం బస్సు ప్రయాణం సౌకర్యం మహిళలకు కల్పించడం జరిగిందని. అదేవిధంగా 2250 బస్సులను కొత్తగా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొని ఆదేశించడం జరిగిందని తెలిపారు. డిపో పరిధిలో ఎన్ని కొత్త బస్సులు కావాలో అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు.

## రుణమాఫీ రైతులందరికీ వర్తింపచేయాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పట్లోరి రాజు

**చిన్న శంకరంపేట జులై 16 (జనం సాక్షి)**



రైతు రుణమాఫీ విషయంలో ప్రభుత్వం రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకొని రుణమాఫీ చేస్తామనడం సరైనది కాదు ఒక కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ములు వేరువేరు ఉంటే రెండు పట్టా పాస్ బుక్కులు ఉన్నాయి. కానీ రెండు రేషన్ కార్డులు లేవు ఇలాంటి చాలామంది రైతులకు ఈ రేషన్ కార్డు ప్రామాణికం పెట్టడం సరైంది కాదు. అయితే గతంలో మేనిఫెస్టోలో చెప్పినప్పుడు లేదా సీఎం రేవంత్ రెడ్డి 9 తారీకు లోపు బ్యాంకుకు వెళ్లి 2 లక్షల లోపు రుణాలు తీసుకోండి నేను గెలిచిన తర్వాత మాఫీ చేస్తా అని చెప్పినప్పుడు రేషన్ కార్డు ఉన్నవాళ్లే పోయి రెండు లక్షల రుణాలు తీసుకొని అని రైతులకు చెప్తే బాగుండేది ఇప్పుడు అధికారంలోకి రాగానే ఇలాంటి కొర్రీలు పెట్టి ఎలాగైనా సరే లబ్ధిదారులను తగ్గించాలని ఉద్దేశంతో ఈ వాడపోతలు చేయడం జరుగుతోంది. ఇది సరైన పద్ధతి కాదు మరియు అలాగే పట్టా పాస్ పుస్తకం మీద తీసుకున్న బంగారు ఆభరణాలపై కూడా రుణమాఫీ వర్తింపజేయాలి. ఇలా చేయడం వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతుంది. కాబట్టి దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలని, మరియు వానకాలం స్టార్ట్ అయ్యి నాట్లు దాదాపుగా చివరి దశకు చేరుకున్నప్పటికీ ఇంకా రైతుల ఖాతాలో రైతు భరోసా ద్వారా రైతు అకౌంట్లో డబ్బులు జమ చేయాలని పార్టీ అధ్యక్షులు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.



## పంటలను పరిశీలించిన సహాయ వ్యవసాయ అధికారి

**నాగల్గిద్ద జులై 16 (జనం సాక్షి)**

ఎల్గోయి గ్రామంలో నారాయణఖేడ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నూతన్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ ఆధ్వర్యంలో మంగళవారం పత్తి, సోయా, పెసర, పంటలను పరిశీలించారు. పత్తి సోయా పంటలలో చేపట్టవలసిన వ్యవసాయ పనులపై రైతులకు సలహాలు సూచనలు చేశారు. మొక్క ఎదుగుదలకు ముందుగా గుంటుకలు తోలడం వలన కలుపు నివారణతో పాటుగా వేరువ్యవస్త దృఢంగా అవ్వడమే కాకుండా గాలి సూర్య రష్మి తగిలి మొక్క ఎదుగుతుందన్నారు. పత్తిపంటలో రసం పీల్చే పురుగులు అనగా తెల్ల దోమ పచ్చ దోమ పేను గమనించడం జరిగినదని, నివారణకు ఎసిట మై ప్రిడ్ మందును0.2 గ్రాములు ఒక లీటర్ నీటికి కానీ ఇమిడా క్లోపేడ్ 0.25 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి కానీ తయో మిథాగ్జం 0.2 గ్రాములు కాని ఫి ప్రోనిల్ 2 ఎంఎల్ఒక లీటర్ నీటికి కలిపి వీటిలో వేప నూనె 5 ఎంఎల్ తప్పనిస రిగా కలిపి పిచికారీ చేయలని సూచించారు. సోయా పంటలు పచ్చ పురుగును గమనించడం జరిగినది ప్రధానంగా ఆకులను తింటూ ఉదయము మరియు సాయంత్రం వేళలో భూమిలోపట్నుంచి పైకి వచ్చి తిని వెళ్లిపోతున్నది,దీని నివారణకు క్లోరోపైరిఫాస్ 2 ఎంఎల్ ఒక లీటర్ నీటికి కలిపి ఉదయము కానీ సాయంత్రము గాని మందును పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు నూతన్ కుమార్ (ఏడీఏ), ప్రవీణ్ కుమార్ (ఏఈఓ),రైతులు హనుమంతు, చాకలి మల్లేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీని ఎగ్గొట్టేందుకే రేషన్ కార్డు నిబంధన

### మాజీ జెడ్పిటిసి మహేశ్ గుప్తా

**శివ్వంపేట జూలై 16 (జనంసాక్షి):**



రెండు లక్షల రుణమాఫీకి ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు నిబంధన పెట్టడం సరైనది కాదని తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్ గుప్తా పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రమైన శివ్వంపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ప్రచార సభలలో ఊరికి పోయి రుణాలు తెచ్చుకోండి డిసెంబర్ 9న నేను వస్తా 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని ప్రగల్బాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాడు చెప్పిందేమిటి, నేడు చేస్తున్నది ఏమిటి, ముఖ్యమంత్రి అవలంబిస్తున్న ప్రాధాన్యతల క్రమం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. రేషన్కార్డు లేని వారికి రుణమాఫీ వర్తించదా, రేషన్ కార్డు లేని రైతుల గతి ఏమి కావాలి అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వ్యవహారం ఎలా ఉందంటే నవ్విపోదురు గాక నాకేమి సిగ్గు అన్నట్లుగా ఉందన్నారు. రుణమాఫీకి రైతుకు సంబంధించిన ఆధార్ కార్డు, పట్టాదారు పాసుబుక్కు ఉంటే సరిపోదా అని ఆయన అన్నారు. రుణమాఫీపై ఈ ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కథ ఎలా ఉంటుందంటే కుక్క తోక వంకర, గొర్రె తోక బెత్తడే అన్న చందాన ఉంటుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు సోయి తెచ్చుకొని, రైతాంగానికి ఇచ్చిన వాగ్దానాల మేరకు ఎటువంటి బేషరతులు, ఆంక్షలు లేకుండా తక్షణమే 2 లక్షల రూపాయల రుణమాఫీని అమలు చేయాలని మహేష్ గుప్తా విజ్ఞప్తి చేశారు.



## కోనో కార్పస్ మొక్కలను తొలగించాలి

### మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**సంగారెడ్డి జులై 16(జనం సాక్షి).**

పట్టణంలో రోడ్డు కు ఇరువైపులా పెంచిన కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించి ప్రజల ప్రాణాలను రక్షించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సదాశిపేట మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో గతంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా రోడ్డు వైపులా నాటిన కోనో పర్పస్ మొక్కలు నడవడం వల్ల ప్రజలకు ప్రాణ సంబంధిత వ్యాధులు రావడం జరుగుతుందని, అదేవిధంగా విషవాయువులతో చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో అధికారులు వెంటనే వాటిని తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



## ఈ పాస్ ద్వారానే ఎరువులు విత్తనాలమ్మాలి

**చిన్నశంకరంపేట జులై 16 (జనం సాక్షి)**

ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులు విత్తనాలు అమ్మాలని జిల్లా వ్యవసాయ అధికారులు గోవింద్ లక్ష్మీనారాయణ లక్ష్మీ ప్రసన్న అన్నారు. చిన్నశంకరంపేట మండలంలోని మడూర్, గవ్వలపల్లి, ఆగ్రోస్ కేంద్రాలను సందర్శించారు. ఎరువుల డీలర్లు వాట్సప్ మొబైల్‌పై డీలర్లకు అవగాహన కల్పించారు. ఈయన వెంట మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ ఎరువుల దుకాణ యజమానులు పాల్గొన్నారు

## బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా గోళ్లపెల్లి వీరాచారి

**హుస్నాబాద్, జూలై 16(జనంసాక్షి)**



బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అక్కన్నపేట మండలం, గౌరవెల్లి గ్రామానికి చెందిన మాజీ మండల అధ్యక్షుడు గోళ్లపల్లి వీరాచారిని నియమించారు. రాష్ట్రంలోని రైతుల సమస్యల పట్ల పోరాడి, పార్టీని సంస్థాగతంగా బలోపేతానికి పని చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా గోళ్లపెల్లి వీరాచారి మాట్లాడుతూ బూత్ అధ్యక్షులు నుంచి మండల అధ్యక్షుడిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పార్టీ అవకాశం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయిలో బాధ్యత కల్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డికి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గంగాడి మోహన్ రెడ్డికి, కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు కి, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## హలాల్ నిషేధంపై ప్రజలలో అవగాహన

**కొండపాక, జూలై,16(జనం సాక్షి):**

మండలంలోని దుద్దెడ హిందువాహిని శాఖ ఆధ్వర్యంలో హలాల్ నిషేధంపై ప్రజలలో అవగాహన కల్పించడానికి గ్రామ దేవతల దేవాలయలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో హిందు వాహిని గ్రామ శాఖ అధ్యక్షుడు గొడుగు వేణు, హిందు వాహిని నాయకులు చిలుముల నరహరి, గజ్వేల్ శ్రీకాంత్, జక్కుల అనిల్ యాదవ్, ఊనుగూరి మహేందర్, కరడపల్లి బాలాజీ,బుర్గుల రాజేష్,చిలుముల ప్రమోద్, ఇరువాలా భరత్ తదితరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

### వట్టిపల్లి ఎస్సై సంగమేశ్వర్

**వట్ పల్లి జూలై 16(జనం సాక్షి)**

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వట్ పల్లి ఎస్సై సంగమేశ్వర్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రమైన వట్ పల్లి లో వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసును నమోదు చేయడం జరుగుతుందన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులకు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే సంబంధిత వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, వాహనాలు ఇచ్చిన వారిపైకేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై వివరించారు. తనిఖీలలో ఏఎస్ఐ విఠల్, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ మహిళ మృతి

### కేసు పెట్టినపోలీసులు పట్టించుకోలేదని గ్రామస్తుల ఆరోపణ

**వెల్దుర్తి జూలై 16 (జనం సాక్షి)**

వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారంధర్మారం గ్రామానికి చెందిన ఓ మహిళను వెల్దుర్తి గ్రామానికి చెందిన ఓ యువకుడు తన ద్విచక్ర వాహనంతో ఢీకొట్టగా గాయపడ్డ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ సంఘటన ఉద్రిక్తత దారి తీసింది. ధర్మారం గ్రామానికి చెందిన బర్ల లక్ష్మి 52 తన గ్రామం నుండి గురువారం పని నిమిత్తం వెల్దుర్తికి రాగా స్థానిక బాలాజీ హాస్పిటల్ వద్ద ఆటో దిగితుండగా వెల్దుర్తి గ్రామానికి చెందిన సల్మాన్ ఖాన్ ద్విచక్ర వాహనంతో లక్ష్మిని ఢి కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ లక్ష్మిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ లక్ష్మి మృతి చెందారు. ఈ విషయమై మృతురాలు బంధువులు శనివారం నాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై నవత గౌడ్ కనీసం ఢీ కొట్టిన ద్విచక్ర వాహనాన్ని పోలీస్ స్టేషన్కు తెప్పించకపోగా ఢీ కొట్టిన యువకుడ్ని వారి కుటుంబ సభ్యులను పిలిపించి కూడా ఎలాంటి సమాచారం సేకరించలేదని ధర్మారం గ్రామస్తులు వెల్దుర్తి ఎస్ఐ తీరును తప్పుపట్టారు. నేరుగా మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి నుండి పోలీస్ స్టేషన్ వద్దకు తరలించి ఆందోళన దిగారు. మొదటగా మృతదేహాన్ని వాహనం ఢీ కొట్టిన యువకుని ఇంటి ముందు తీసుకువెళ్లి ఆందోళన చేద్దామన్న తరుణంలో అక్కడ ఎవరు లేకపోవడంతో పోలీస్ స్టేషన్ ముందుకు తరలించారు.దీంతో పోలీస్ స్టేషన్ ముందు గ్రామస్తులు మృతురాలి బంధువులు యువకులు పెద్ద ఎత్తున వైఖరిని తప్పు పట్టుతూ ఎస్సై డౌన్ డౌన్ అంటూ పోలీసుల వైఖరి నశించాలని నినాదాలు చేశారు. ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో తూప్రాన్ శివానందం శివంపేట ఎస్సైలుమైహిపాల్ రెడ్డి నవత గౌడ్ తమ సిబ్బందితో పోలీస్ స్టేషన్ ఆవరణముకుచేరుకొని గ్రామస్తులను సముదాయించారు. మృతురాలి కోడలు జ్యోతి కూతుర్లు అనురాధ యశోదలు మాట్లాడుతూ వెల్దుర్తి



ఎస్ఐ పనితీరు బాగాలేదన వాహనం ఢీ కొట్టిన వ్యక్తులకే వెల్దుర్తి ఎస్ఐ పోలీసులు కొమ్ము కాస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం జరిగే వరకూ తాము పోలీస్ స్టేషన్ ఎదుటే మృతదేహంతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. మృతురాలి కొడుకు శేఖర్ ప్రమాదంలో చనిపోగా పెద్ద కూతురు భర్త కూడా మృతి చెందారు. దీంతో చిన్న బిన్నమైన కుటుంబంలో తమఇంటి పెద్ద దిక్కును కోల్పోయామని కుటుంబ సభ్యుల బంధువుల రోదనలు పోలీస్ స్టేషన్ ఆవరణంలో పాల్గొని పలువురిని కంటతడి పెట్టించాయి.

## ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**పటాన్చెరు జులై16(జనంసాక్షి)**

పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోవడంతో పాటు కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా.. ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తెల్లాపూర్ మున్సిపల్ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు దోకూరి రామ్మోహన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బాబు, అతీక్ తదితరులు ఎమ్మెల్యే జీఎంఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సమిష్టి కృషితో ఇటు పార్టీని అటు పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్దామని ఎమ్మెల్యే జీఎంఆర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

### జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు

**శివ్వంపేట జూలై 16 (జనంసాక్షి):**

మొక్కలు నాటి, మొక్కల సంరక్షణకు సమాజంలో ఉన్న ప్రతిఒక్కరూ పాటుపడాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని శభాష్ పల్లి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మంగళవారం ఆయన ఎవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు నాటారు. ఆ తర్వాత ఆయన నర్సరీ సందర్శించారు. అక్కడి నుంచి ఉసిరిక పల్లి గ్రామానికి చేరుకొని గ్రామ శివారులో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ పనులను పరిశీలించారు. అలాగే



భీమ్లాతాండలో పండ్ల తోటలకు పెంపకం పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అనీల్ కుమార్, సాంకేతిక సహాయకులు రాజేశం, యాదయ్య, శ్రీను, పంచాయతీ కార్యదర్శి వీణ, ఫీల్డ్ అసిస్టెంట్లు దామోదర్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సీపీఐ నేత కత్తుల భాస్కర్ రెడ్డి

**చేర్యాల జూలై 16 (జనంసాక్షి) :**

చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల రంగు నరసయ్య గౌడ్ గుండెపోటుతో మరణించగా వారి కుమారులు రంగు కనకరాజు గౌడ్, రంగు రాజమల్లు గౌడ్ లను మంగళవారం కత్తుల భాస్కర్ రెడ్డి పరామర్శించారు. వారి వెంట గూడూరు బాలయ్య, కొక్కొండ రాజయ్య ఉన్నారు.





## అక్రమ దందాను అడ్డుకున్న అధికారులు..!

**న్యాల్ కల్, జూలై 16, (జనం సాక్షి)**

పేదల కడుపు నింపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని ఎగుమతి చేస్తు, అక్రమ వ్యాపారం చేస్తున్న సునీల్ కుమార్ (27)ను అధికారులు నిర్బంధించి వాహనం, రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. జహీరాబాద్ పౌరసరఫరాల శాఖ, స్థానిక హద్దునూర్ పోలీసులకు నమ్మదగిన సమాచారంతో సోమవారం అర్ధరాత్రి మండలంలోని చాల్కి ప్రధాన కూడలి వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. డీసీఎం వాహనంలో రూ:18000 వేల విలువచేసే 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని చాల్కి మీదుగా కర్ణాటకలోని బీదర్‌కు తరలిస్తుండగా జహీరాబాద్ పౌరసరఫరాల ఉప తహసిల్దార్ బసవరాజ్, స్థానిక ఎస్సై రాము నాయుడుల బృందం నమ్మదగిన సమాచారంతో దాడి చేసి పట్టుకున్నారు. జహీరాబాద్ ఉప తాసిల్దార్ బస్వరాజ్ ఫిర్యాదు మేరకు మంగళవారం రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న నిందితుడిపై కేసు నమోదు చేసి, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యాన్ని దిగ్వాల్లోని ప్రభుత్వ గోదాంకు తరలించారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమ దందాను కొనసాగించే వారెవ రైనా ఉపేక్షించేది లేదని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## ఆటోలకు పై ఆటో ఇస్ సేఫ్ స్టిక్కర్ తప్పనిసరి

**మునిపల్లి జూలై 16 (జనం సాక్షి)**

ఆటోలు నడిపే వ్యక్తులు తమ ఆటోలకు పై ఆటో ఇస్ సేఫ్ స్టిక్కర్ తప్పకుండా వేయించుకోవాలని మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈనెల 14న రాత్రి హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఆటోకు నంబర్ ప్లేట్ కానీ పై ఆటో ఇస్ సేఫ్ కానీ లేకుండా కంకల్ లో ఒక వ్యక్తిని ఎక్కించుకొని మార్గమధ్యలో కంకోల్ సర్వీస్ రోడ్డుపై ఆటోలో ఉన్న వ్యక్తి యొక్క మొబైల్, నగదును లాక్కొని ఆటోలో నుండి కిందికి తోసి పారిపోయినట్లు తెలిపారు. అట్టి వ్యక్తులను సీసీ కెమెరాలో గుర్తించి మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. వీరిపై హైదరాబాదులో పలు పోలీస్ స్టేషన్లలో 24 కేసులు ఉన్నాయన్నారు. మునిపల్లి మండలం లోని ఆటో డ్రైవర్లు మీ ఆటోకు పై ఆటో ఇస్ సేఫ్ అనే నంబర్ ప్లేట్ ప్రతి ఒక్క ఆటోకు వేయించుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లో మీ ఆటోకు సంబంధించిన కాగితాలను ఆర్సి, ఇన్సూరెన్స్, డిఎల్, ఆధార్ కార్డు, ఫొటోస్ తీసుకొని వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అలా చేయించుకోకుండా రోడ్డుపై తిరుగుతున్న ఆటోలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.